ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 29.03.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వ్యవసాయం, ఆరోగ్యం , విద్యా రంగాల్లో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. బిల్ గేట్స్ తో ఆయన ఈ ఉదయం ముచ్చటించారు.
2. బిఆర్ఎస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యులు కె. కేశవరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఈ ఉదయం సమావేశమయ్యారు.
3. గుడ్ ఫ్రైడే ను ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ప్రేమ, శాంతి సౌభ్రాతృత్వాలతో క్రీస్తు బోధనలను గుర్తు చేసుకుంటున్నారు.
4. రాష్ట్రవ్యాప్తంగా గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల మేర పెరుగుతున్నాయి. నల్గొండలో 41.9 డిగ్రీల సెల్సియస్ నమోదయింది.

---------

**PM BILL GATES:**

వ్యవసాయం, ఆరోగ్యం , విద్యా రంగాల్లో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. ప్రభుత్వ రంగంలో డిజిటల్ మౌలిక సదుపాయాలు పెద్ద అవసరమని చెప్తూ , అందువల్లే గ్రామాలకు డిజిట ల్ సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తోందనీ మో దీ అన్నారు. సామాజికవేత్త బిల్ గేట్స్ తో మోదీ ఈ ఉదయం ముచ్చటించారు. ఈ సందర్భంగా, ప్రపంచంలో డిజిటల్ వ్యత్యాసాల గురించి తాను గతంలో వినేవాడిని అని, అలాంటి వ్యత్యాసాలు దేశంలో ఉండకుండా చూడాలని నిశ్చయించుకున్నట్లు మోదీ చెప్పారు. కృత్రిమ మేధస్సు గురించి ఆయన మాట్లాడుతూ - పని చేసేందుకు

బద్ధకించి, కృత్రిమ మేధస్సు పై ఆధారపడితే అది తప్పు దోవ అవుతుందన్నారు. దాన్ని ఒక మ్యాజిక్ ఉపకరణంగా ఉపయోగిస్తే ఎంతో అన్యాయం జరిగే అవకాశం ఉందని , ఏఐ మంచి ఉపకరణమే అయినా, కనీస శిక్షణలేని వారి చేతిలో దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందని ప్రధానమంత్రి చెప్పారు . ప్రజలు చాట్ జిపిటితో పోటీ పడాలని కృత్రిమ మేధస్సు ను మించి దూసుకుపోయేందుకు కృషి చేయాలని మో దీ అన్నారు . ఆరోగ్య రంగం గురించి ప్రస్తావిస్తూ ఆయన రెండు లక్షల ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను గ్రామాల్లో నిర్మించామన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తో అత్యుత్తమ ఆసుపత్రులతో అనుసంధానం చేస్తున్నామని చెప్పారు భారత్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజాస్వామీకరించిందని , దీనివల్ల ఏ ఒక్కరి గుత్తాధిపత్యం లేకుండా నివారిస్తున్నామని చెప్పారు . భారత్ లో మహిళలు కొత్త సాంకేతిక పరిజ్ఞానాలు అవలంబించడంలో ఉత్సాహంతో ముందు ఉంటారని చెప్తూ నరేంద్ర మోదీ నమో డ్రోన్ దీదీ పథకం ఎంతో విజయవంతంగా సాగుతుందని చెప్పారు. బిల్ గేట్స్ తో సమావేశం సందర్భంగా ప్రధానమంత్రి శాస్త్రవేత్తలు సర్వికల్ క్యాన్సర్ కోసం స్థానిక పరిశోధన జరిపేందుకు నిధులు సమకూరుస్తామని బాలికలందరూ కూడా సర్వైకల్ క్యాన్సర్ నుంచి రక్షణ కోసం టీకాలు పొందాలని తాను భావిస్తున్నానని కూడా ఆయన చెప్పారు.
ఎన్ ఎస్ డి

**Add కేశవరావు:**

బిఆర్ఎస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యులు కె. కేశవరావు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో ఆయన నివాసంలో సమావేశమయ్యారు. కేశవరావు డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డితో కలసి పలు అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఆయన కుమార్తె హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి కూడా కొద్ది రోజుల క్రితం ముఖ్యమంత్రితో సమావేశం అయిన విషయం తెల్సిందే. కాంగ్రెస్ లోకి తిరిగి రావాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షి కూడా తనను ఆహ్వానించినట్లు కేశవరావు చెప్పారు. పదేళ్ళ సమయం తర్వాత 84 ఏళ్ల వయసులో సొంత గూటికి వెళ్లాలన్న ఆలోచన కలిగిందనీ , అయితే BRS అధినేత చంద్రశేఖర్ రావు, ఇతర

నేతలు, కార్యకర్తలు తనకు గౌరవంగానే చూసుకున్నార ని పేర్కొ న్నారు. అయితే తన కుమారుడు విప్లవ్ మాత్రం BRSలోనే కొనసాగుతారని చెప్పారు.

---MSL

**వరంగల్ - అభ్యర్థి**

వరంగల్ లోక్ సభ స్థానానికి BRS పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన కడియం కావ్య పోటీ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. తనకు టికెట్ కేటాయించటంపై BRS అధ్యక్షులు కే. చంద్రశేఖర రావుకు మూడు రోజుల క్రితం కృతజ్ఞతలు తెలిపి , నియోజకవర్గంలో ఆమె ప్రచారం ప్రారంభించారు. కానీ నిన్న రాత్రి , పార్టీ అధినేతకు లేఖ రాస్తూ , తాను పోటీ చేయలేనంటూ అనూహ్యంగా ప్రకటించారు. BRSపై వస్తున్న అవినీతి ఆరోపణల తో పార్టీ ప్రతిష్ట దిగజారిందని, జిల్లా నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం పార్టీకి నష్టం చేస్తోందనీ - ఆమె తన లేఖలో పేర్కొన్నారు. ఈ కారణంగా తాను పోటీ నుంచి విరమించుకుంటున్నట్లు కడియం కావ్య ప్రకటించారు.

- పిటిసి, వరంగల్

**కిషన్ రెడ్డి**

ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడం తమ బాధ్యతగా గుర్తించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి కోరారు. సికింద్రాబాద్ నియోజకవర్గం పర్యటనలో భాగంగా తార్నాకలో పలు బస్తీలను కిషన్ రెడ్డి ఈ ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ – హైదరాబాద్ నగరంలో అతి తక్కువ పోలింగ్ శాతం నమోదవుతోందని, ఓటింగ్ పర్సంటేజీ పెంచేందుకు కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఓటు హక్కున్న ప్రతి ఒక్కరూ ఓటింగ్ లో పాల్గొనాలని, దేశాభివృద్ధికి ఓటు వేయాలని కోరారు. గత పదేళ్ళలో తమ పార్టీ నేతృత్వంలో జరిగిన అభివృద్ధిని, అంతకుముందు పరిస్థితులను బేరీజు వేసుకుని ప్రజలు ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. తార్నాక, చింతల్ బస్తీ, శాంతినగర్, తుకారాంగేట్ వంటి ప్రాంతాలలో పర్యటించారు.

- ఎంఎస్ఎల్

సిబిఐ

హైదరాబాద్ లోని సీబీఐ కేసుల స్పెషల్ జడ్జి - ఆదాయన్ని మించిన ఆస్తులకు సంబంధించి ఒక కేసులో అప్పటి అసిస్టెంట్ లేబర్ కమీషనర్ తోడి రమేష్ కు లక్ష రూపాయల జరిమానా, రెండేళ్ళ కఠిన జైలుశిక్షను విధించింది. అలాగే, 27 లక్షల 73 వేల రూపాయల విలువైన ఆస్తులను ఆదాయాన్ని మించిన ఆస్తులుగా గుర్తించి, స్వాధీనం చేసుకుసేందుకు కూడా ఆదేశించింది. 2006 లో నిందితుడు తోడి రమేష్ పై వచ్చిన ఆదాయాన్ని మించిన ఆస్థుల ఆరోపణలో సీబీఐ కేసు నమోదు చేసింది. దర్యాప్తు పూర్తి చేసి 2009 మార్చిలో ఛార్జిషీట్ ను దాఖలు చేయగా, విచారణ అనంతరం నిందితుడిని దోషిగా గుర్తించిన కోర్టు ఈ తీర్పును వెల్లడించింది.

- ఎంఎస్ఎల్

పోలీసు

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన డేటా చెరిపివేత, అనధికారంగా, రహస్యంగా పలువురిని పరిశీలించడంపై నమోదయిన కేసులో పోలీసులు మాజీ డీసీపీ రాధాకిషన్ ను మరొక పోలీసు అధికారిని నిన్నటినుంచీ  ప్రశ్నిస్తున్నారు. హైదరాబాద్ పోలీసు కమీషనరేట్ పరిధిలోని టాస్క్ ఫోర్స్ లో డీసీపీగా రాధాకిషన్ పనిచేశారు. ఈ కేసు విషయంలో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో డిఎస్పీ డి. ప్రణీత్ రావును సస్పెండ్  చేసి, అరెస్టు చేసిన విషయం తెలిసిందే. మరో ఇద్దరు పోలీసు అధికారులను కూడా ఈ ఆరోపణలపై అరెస్టు చేశారు. గత బిఆర్ఎస్ పాలనలో పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖుల ప్రొఫైల్స్ ను రహస్యంగా తయారుచేయడం, పలు ఎలక్ట్రానిక్ గాడ్జెట్ లోని నిఘా సమాచారాన్ని అనధికారికంగా చెరిపివేయడం వంటి ఆరోపణలపై ఐపీసీ సెక్షన్లు, ఐటీ చట్టంలోని పలు సెక్షన్ల కింద పంజగుట్ట పోలీస్ స్టేషన్లో  కేసు నమోదైంది. కాగా ప్రణీత్ రావుపై నమోదైన కేసు ఆధారంగా అప్పటి ఎస్ ఐ బి ఉన్నతాధికారి టి. ప్రభాకరరావు, ఒక  టీవీ ఛానెల్ సీనియర్ అధికారి కోసం పోలీసులు లుకవుట్ నోటీసును కూడా జారీ చేశారు.

- ఎంఎస్ ఎల్

**గుడ్ ఫ్రైడే**

గుడ్ ఫ్రైడే సందర్భంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు జరుగుతున్నాయి. జీసస్ శిలువ ఎక్కిన రోజుకు గుర్తుగా ఈ గుడ్ ఫ్రైడే ను జరుపుకుంటారు. ఈ సందర్భంగా పలు క్రైస్తవ సంస్థలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, రాష్ట్ర ప్రజలకిచ్చిన సందేశంలో – మానవాళిపై జీసస్ కురిపించిన అపార ప్రేమానురాగాలకు ఈరోజు ఒక శక్తివంతమైన గుర్తుగా నిలుస్తుందన్నారు. ఏసుక్రీస్తు అందించిన గొప్ప త్యాగానికి కృతజ్ఞతగా చర్చిలు ప్రార్ధనలతో మారుమోగుతాయని, ఈ సందర్భంగా, తన హృదయపూర్వక ప్రార్ధనలు తెలియచేస్తున్నట్లు గవర్నర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుడ్ ఫ్రైడే సందర్భంగా ఏసుక్రీస్తు త్యాగాన్ని, ధైర్యాన్ని గుర్తు చేసుకున్నారు. తన శాంతి, కరుణ సందేశాలతో క్రీస్తు నేర్పిన సేవ, దయ, సోదరభావం అన్ని కాలాల్లో మానవాళికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. పలువురు మంత్రులు, ముఖ్యులు గుడ్ ఫ్రైడే సందర్భంగా తమ సందేశాలలో శాంతి, సౌభ్రాతృత్వాల ప్రాధాన్యతని వివరించారు.

\- డెస్క్

**ఇన్ కమ్ టాక్స్**

లెక్కలకు రాని నగదు, ఆభరణాల దుర్వినియోగాన్ని లోక్ సభ ఎన్నికల్లో అరికట్టేందుకు ఆదాయపు పన్ను శాఖ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసింది. ఈ కంట్రోల్ రూమ్ సెలవు దినాలతో సహా అన్ని రోజులూ 24 గంటలూ పని చేస్తుందని ఆదాయపు పన్ను విభాగం ఒక ప్రకటనలో పేర్కొంది. లెక్కలకు అందని నగదు, ఆభరణాలను నిల్వ చేసిన, రవాణా చేసిన, పంపిణీ చేసిన సంబంధిత సమాచారాన్ని పౌరులు 1800-425-1788 టోల్ ఫ్రీ నంబర్ ను తెలియచేయవచ్చు. అలాగే 040-23426201 లేదా 23426202 కు తెలియపర్చవచ్చు. cleantelanganaelections@incometax.gov.in కు సమాచారం పంపవచ్చు.

\- డెస్క్

**నల్లగొండ - సువిధ**

నల్లగొండ జిల్లా లో, లోక్ సభ ఎన్నికల ప్రచార అనుమతుల ను ఏక గవాక్ష పద్ధతిలో అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన పేర్కొన్నారు. ఇందుకోసం ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. ప్రచార అనుమతుల కోసం అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సువిధ పోర్టల్ లో ఫోన్ నంబర్ ద్వారా రిజిస్టర్ చేసుకుని అనుమతులు పొందవచ్చని వివరించారు.

- పిటిసి, నల్లగొండ

**వాతావరణం:**

తెలంగాణా రాష్ట్రంలో ఈరోజు, రేపు గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ పెరిగే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలియజేశారు. కింది స్థాయిలో గాలులు వీస్తాయని, రాష్ట్రంలో పొడి వాతావరణం నెలకొంటుందనీ పేర్కొన్నారు. కాగా రాష్ట్రంలో పలుచోట్ల 2-4 డిగ్రీల సెల్సియస్ మేర ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఈరోజు ఇంతవరకు అందిన సమాచారం మేరకు, నల్గొండ జిల్లా నాంపల్లిలో 41.9 డిగ్రీలు, ఆదిలాబాద్ జైనద్ లో 41.7 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

- **-----MSL**

**Nirmal** - వరి

నిర్మల్ జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్ చెప్పారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం సరైన తేమ శాతం ఉంటేనే లోడింగ్ చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకోవాల ని, మంచి నీటి సదుపా యం లాంటి ఏర్పాట్లు చేయాలన్నారు.

పిటిసి, నిర్మల్ జిల్లా

వనపర్తి - నీరు

వనపర్తి జిల్లాలో నీటి వృధాను అరికట్టి, నీటిని సంరక్షించడంలో ప్రజలందరూ భాగస్వాము లు

కావాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జె. చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. ఈరోజు జిల్లా కేంద్రంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ , వేసవి కాలంలో నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని , ప్రభుత్వానికి సహకరిస్తూ ప్రజలు తమ వంతుగా నీటిని పొదుపుగా ఉపయోగించుకోవాలని సూచించారు.

- పిటిసి, వనపర్తి